# కొందరిలో ఒకడు

## రావూరి హనుమాన్ బాబు

సూర్యం ఆయాసపడుతూ గది లోకి వచ్చి పడ్డాడు. మధ్యాహ్నం ఎండ మాడ్చివేస్తోంది. ప్రొఫెసర్ వేసిన అక్షింతలు చెవిలో ఇంకా గింగురు మంటున్నాయి. అయినా, అదేం ప్రొఫెసర్? అదేం స్వభావం? పెనం మీద వేసిన పెసరట్టులా మాడిపోతూంటాడు ఎప్పుడూ! సూర్యానికి దగ్గు తెరలు తెరలుగా వచ్చింది. ఈ దగ్గొకటి తన ప్రాణానికి! రెండు రోజుల నుంచి పట్టుకుంది, ప్రాణాలు తోడేస్తూ! దగ్గుకి పొద్దుటి నించీ తలనొప్పి తోడైంది. సూర్యానికి విసుగు వచ్చింది. విసుక్కుంటూనే దగ్గుతున్నాడు, ఖళేల్, ఖళేల్ మంటూ! మనిషి ఊగిపోతున్నాడు. ఓర్చుకోలేక అలాగే మంచం మీద కూలబడ్డాడు.

ఆరోగ్యం బాగా లేక పోయినా నిన్న రాత్రి అంతా కష్టపడి చదివి మరి వెళ్ళాడు 'వైవా'కి. అయినా, ఆ మహా ఘనుడి—ప్రొఫెసరు—మొహమాటమూ లేనికి వలుతు ప్రశంసిస్తుంది. ఎవరో పూర్వ జన్మలో శత్రువుని చూసినట్టు చూస్తా డేమిటి తన కేసి? తనని వేధించి, బాధించి, ఏడిపించడమే లక్ష్యమన్నట్టు ప్రశ్నల వర్షం కురిపించాడు. గుక్క తిప్పుకో నివ్వకుండా, పెదవి విప్పనివ్వకుండా, ఉప్పెనలా మూల మూలల నించీ ప్రశ్నలు వేస్తూంటే... ఎన్నిటికని సమాధానం చెప్పగలడు తను? అయినా, చాలా మటుకు ఏదో తనకు తోచింది కరెక్టు గానే చెప్పాడు. ఆమాత్రం కూడా చెప్పని వాళ్ళు ఎందరు లేరు? మిశ్రా, దోష్, శర్మ... వాళ్ళ నేమీ అనడే? తన మీద మాత్రం అలా విరుచుకు పడతా డెందుకు? ప్రతి ప్రశ్నకూ ఠక్కు ఠక్కు మని సమాధానం చెప్పడానికి తనేమీ కంప్యూటరు కాదే? "వై డూ యూ కం హియర్? వై డోంట్యూ గో అండ్ ప్లౌ యువర్ ఫీల్డ్స్?" (ఇక్కడి కెందుకూ రావటం? వెళ్ళి పొలాల్ని దున్నుకో రాదూ?) అంటాడా?

సూర్యానికి ఉద్వేగమూ, ఉక్రోషమూ, నీరసమూ ఒక్కుమ్మడిగా వచ్చాయి. తన గదిలో పచార్లు చేయసాగాడు. నిలదీసుకుంటున్నాడు తనని తాను? తెలివైన స్టూడెంటుగా ఉన్నప్పుడు ప్రతి దానిలో మాటికి నూరు చెప్పుకునే వాడా? అలా అని తను అడిగితే ఏం చేసేవాడు? ప్రాణాలు తీస్తాడేమో? మెడ పట్టి బయటికి పంపిస్తా డేమో! కాండక్టు సర్టిఫికేటు ఇవ్వనంటా డేమో! వచ్చేంత పని చేస్తాడేమో! మళ్ళీ దగ్గు వచ్చింది. పాడు దగ్గు! మనిషిని కుదించి వేస్తోంది. పచార్లు చేయడం ఆపి మంచం మీద పడుకున్నాడు. ఈ రోజు డాక్టరు దగ్గిరకి వెళ్ళి మందు తీసుకోవాలి. లేకపోతే లాభం లేదు. ప్రాణాలు పోయేటట్లున్నాయి. ఏమంటాడో డాక్టరు? అదేదో 'మిక్సరు' కలిపి ఇచ్చి తాగమంటాడు కాబోలు! అలా కాదు, కాస్త గట్టి మందు ఇవ్వమని అడగాలి. వీలైతే కొద్ది సేపు దగ్గు శాంపిలు చూపించాలి. డాక్టరు కంగారు పడిపోయి, ఎక్స్—రే తీసి, మరేవో టెస్టులు చేసి, తనని ఒక మూలకి తీసుకెళ్ళి తెలుగు సినిమాలో డాక్టరు లాగా మొహం పెట్టి, "మై డియర్ బోయ్! యు హేవ్ గాట్ టి. బి.!" అంటే? తన ముందు ప్రపంచం గిర్రున తిరుగుతుందా?

"నో! నో! కాంట్ బి! కాంట్ బి!" అని తను గట్టిగా అరుస్తాడా? అరుస్తూ దగ్గుతాడా? ఖళేల్, ఖళేల్, ఖళేల్! డాక్టరు ప్రేమగా తన—చ చ! ప్రేమేమిటి? అబ్సర్డ్! ఆప్యాయత గానా? ఊహూ, అదీ కాదు! మరేమిటి? కరుణతో, ఎస్, కరెక్ట్!... డాక్టరు కరుణతో తన భుజం మీద చెయ్యి వేసి, నిమురుతాడా? నాన్సెన్స్! నిమిరేందుకూ నిమరటం? ఇంతలో అందమైన సిస్టర్లు ఇద్దరు వచ్చి, తనని చెరో వైపూ పట్టుకుని (ఆహా, ఏమీ నా భాగ్యమూ!) బెడ్ దగ్గిరకి తీసుకు వెళతారేమో! అప్పుడు వాళ్ళ హై హీల్స్ షూస్ కారిడర్‌లో టక్ టక్ మని శబ్దం చేస్తుంటే, తను ఖళేల్, ఖళేల్ మని దగ్గుతూంటే రెండు శబ్దాలు కలిసి "టక్ ఖళేల్! టక్ ఖళేల్!" అని బాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఇస్తూంటే, దూరంగా డాక్టరు చేతిలో స్టెతస్కోపు వేలాడదీసుకుని, తన వేపు చూస్తూంటాడేమో!

సూర్యానికి నవ్వు వచ్చింది. నవ్వుతో దగ్గు వచ్చింది. తను మరీ 'పెసిమిస్టు'గా మారిపోతున్నాడు. రెండు రోజుల దగ్గుకే ఎవరైనా టి. బి. పేషెంటు అవుతాడా? తను మరీ విపరీతంగా ఆలోచిస్తాడు. కానీ, [illegible] అలా జరిగిందనే అనుకో! అప్పుడు?

తను హాస్పిటల్లో అడ్మిట్ అవుతాడు. ఎక్స్—రేలు, బ్లడ్ టెస్టులు, మందులు, టెంపరేచర్ ఛార్టులు... పళ్ళు, పాలు, టానిక్‌లు... నెల రోజులు గడిచిపోతాయి. ఏమీ లాభం లేదు. ఒక లంగ్ పూర్తిగా చెడిపోయింది. మరో లంగ్ కూడా మెల్లి మెల్లిగా... కొన్నాళ్ళకి తను "హరీ!" అంటే, ఇంజినీరింగ్ కాలేజీకి ఒక రోజు సెలవు ఇస్తారు. 'కండొలెన్స్ మీటింగ్' జరుపుతారు కాబోలు! అందులో తన ప్రొఫెసరు మాట్లాడతాడా? ఏం మాట్లాడతాడు? "బతికి ఉన్నాళ్ళు సూర్యాన్ని చాలా బాధించాను (ముఖ్యంగా వైవాలో!). ఇప్పుడైనా అతని ఆత్మకి శాంతి కలుగుగాక!" అంటాడేమో!

సూర్యానికి ప్రొఫెసర్ని తను మరీ ఘాతుకంగా చిత్రీకరించుకుంటున్నా డేమోనని అనుమానం వచ్చింది. అతను మాత్రం మనిషి కాడా? అతనికీ ఇంజినీరింగ్ కాకపోతే మెడిసిన్ చదివే కొడుకో, కూతురో ఉండిఉంటారుకదా! స్టూడెంట్ల పట్ల అమానుషంగా ప్రవర్తించడం అతనికి మాత్రం ఇష్టంగా ఉంటుందా? పైకి కోపంగా, దురుసుగా మాట్లాడే వాళ్ళు మనసులు సున్నితంగా ఉంటాయంటారు. తన ప్రొఫెసరు మనసుకూడా సున్నితమేమో? సూర్యానికి నవ్వు వచ్చింది. దగ్గు రాలేదు. (వస్తుం దనుకున్నాడు!) మిశ్రా, దోషీ, శర్మలకి చెప్పి లాభం లేదు. తన పట్ల వైవా కఠినంగా ఉంటే ఇంకాస్త బాగా చదువుతా ననుకున్నాడేమో!

ఈ ఆలోచన సూర్యానికి కొంత ఉత్సాహం కలిగించింది. తిరిగి లేచి పచార్లు చేయసాగాడు. గదిలో అంటించిన హేమమాలిని బొమ్మ మీద దృష్టి పడింది. హేమమాలిని నవ్వుతూ తన వేపు చూస్తున్నట్లుగా ఉంది ఫోటోలో. గది నాలుగు మూలలకూ వెళ్ళి నిలబడి చూశాడు. ఏ మూల నుంచి చూసినా అదే భావన! 'చిత్రంగా ఉందే!' అనుకున్నాడు. ఇంతలో దగ్గు తెర వచ్చింది. కళ్ళలో నీరు నిండింది. కణతల దగ్గిర నొప్పి ప్రారంభమైంది. రెండు చేతులతో కణతలు నొక్కుకుంటూ వెళ్ళి మంచం మీదికి ఒరిగాడు.

ప్రతి నాలుగైదు నిమిషాలకీ ఈ దగ్గు ఒకటి! వల్లబద్దాక తప్పకుండా డాక్టరు దగ్గిరకి వెళ్ళాలి. తన వెనకటి ఆలోచనలు గుర్తు వచ్చాయి. ఎక్స్—రే... టి. బి. . . కండొలెన్స్ మీటింగ్. . . సూర్యానికి నవ్వు వచ్చింది. తను 'హైలీ ఇమేజినేటివ్' అయిపోతున్నాడు. ఇది ఏ రచయితకో ఉండవలసిన లక్షణం! అటునించి ఇటు దొర్లాడు. దిండు తీసి ఛాతికి అదుముకున్నాడు. తనే రచయిత అయితే? ఎవరి మీద కథ వ్రాస్తాడు? ప్రొఫెసర్ మీదనా? మై గాడ్! తను బాధ పడుతున్నది కాక, ఇతరులనికూడా... టి. బి. పేషెంటు మీదా? నో! నో! ఇప్పటికే చాలా కథలూ, నవలలూ, సినిమాలూ వచ్చాయి. మరి దేని మీద వ్రాస్తాడు? 'అంజలీ గుప్త' మీదనా?

సూర్యానికి నవ్వు, దగ్గు—రెండూ కలిసి వచ్చాయి. లేచి మంచినీళ్ళు తాగాక కాస్త స్థిమితపడి ఆలోచించసాగాడు.

అంజలీ గుప్త! సూర్యానికి అర్థం కాని పజిల్!

ఎందు కలా తనని చూసినప్పు డల్లా హేళనగా, తిరస్కారంగా నవ్వుతుంది? ఏమో! తను మరీ 'ఇది'గా తీసుకుంటున్నాడేమో? కొందరు కొందరు కొన్ని రకాలుగా నవ్వుతారు. అలా నవ్వటం ఆ అమ్మాయి స్వభావమేమో? తనలో 'ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు' డెవలప్ కావటం లేదు కదా? కానీ, మరి అందరిని చూసి అలా నవ్వదెందుకని?


సూర్యానికి ఆ రోజు సంఘటన గుర్తుకు వచ్చింది. ఎలక్ట్రానిక్సు క్లాసులో ప్రొఫెసరు పరమేశ్వరన్ 'డయోడు'ల గురించి చెబుతున్నాడు. ఈ అమ్మాయి తన పక్కన కూర్చుని నోట్సు వ్రాసుకుంటూంది. తనకి నోట్సు వ్రాసుకునే అలవాటు లేదు. వింటున్నాడు. కొంత సేపటికి పెన్నులో ఇంక్ అయిపోయింది కాబోలు, అటూ ఇటూ అసహనంగా చూస్తూంది. మధ్య మధ్య తన వేపు ఒక కొర చూపు విసురుతూంది. తను అర్థం చేసుకున్నాడు. 'పెనిళ్ళే, పాపం!' అనుకున్నాడు.

"ఉడ్ యు లైక్ టు హేవ్ మై పెన్?" అని అడిగాడు.

అందులో అంత నవ్వు రావలసిన కారణ మేముందో తనకి ఇప్పటికీ అర్థం కాదు. ఒకసారి తన వేపు చూసి, తల వంచుకుని (ప్రొఫెసరుకి కనబడకుండా) నవ్వసాగింది. అసలు ఎటువంటి వాడికైనా ఇటువంటి పరిస్థితిలో ఎలా ఉంటుంది? ఒళ్ళు మండదూ? తను మాత్రం ఏమన్నా జితేంద్రియుడా?

తెలిసే కదా అని పెన్ 'ఆఫర్' చేస్తే, ఏమి టా వెధవ నవ్వు? ఎదటి వాడు ఏమనుకుంటాడో అన్న ఇంగితం ఉండక్కర లేదూ? ఇలా ఆలోచిస్తుండగా ప్రొఫెసర్ పరమేశ్వరన్ (ఇటువంటి సమయాల లోనే ప్రశ్న వేస్తుంటాడు మహానుభావుడు!) "మిస్టర్ మూర్తీ, కుడ్ యూ జస్ట్ టెల్ మీ. . ." అంటూ కొండ మీటి చాంతాడు లాంటి ప్రశ్న ఒకటి విసిరాడు. తను అప్రయత్నంగా లేచి నించున్నాడు. కానీ, ప్రశ్నే విని వాడు సమాధానం ఏమని చెప్పుతాడు? ప్రొఫెసర్ పరమేశ్వరన్ బట్టతల మీద మిగిలిన నాలుగు వెంట్రుకలు ఫాన్ గాలికి నాట్యం చేసే విధానాన్ని చూస్తూ ఉండి పోయాడు. కొన్ని క్షణాలు మౌనంగా గడిచి పోయాయి. నాలుగు వెంట్రుకలలో ఒకటి అలిసిపోయి నట్లుంది, మెల్లిగా ఒరిగిపోయింది (లేక రాలిపోయిందా?). పరమేశ్వరన్‌ది అసలే కీచుగొంతు. దానికి తోడు మరింత 'హై పిచ్' లో "మిస్టర్ మూర్తీ! ఆర్ యు ఇన్ సమ్ సార్టాఫ్ ట్రాన్స్?" అని అడిగాడు. క్లాసంతా గొల్లున నవ్వారు. ఎప్పుడు సందు చిక్కుతుందా, ఎప్పుడు నవ్వుదామా అని ఎదురు చూస్తుంటారు వెధవలు! నవ్వనీ, నవ్వనీ! నవ్విన నాప చేనే పండు


చేసిన పరీక్షల వలన తేలింది...



రుచికీ, విటమిన్లకూ, పుష్టికీ
బిస్కట్ అంటేనే ఇది
బ్రిటానియా
గ్లూకోజ్-డి




బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనిని కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది!
బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి!




అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు
బ్రిటానియా ... అత్యుత్తమమైనవి

# ఈ దీపావళి శుభదినాన మా హృదయపూర్వక శుభాకాంక్షలు



సుఖమైన బి ఎస్ ఏ
విలాసమైన బి ఎస్ ఏ ఎస్ ఎల్ ఆర్
తేలికైన ఫిలిప్స్ సుప్రీం
బలిష్ఠమైన హెర్క్యులెస్

టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా,
అంబత్తూర్, మద్రాసు—600 053

TIC-1032 TEL


తుంది! అప్రయత్నంగా అంజలీ గుప్తా మీద పడింది దృష్టి. డెస్కు మీద తల పెట్టుకుని, రెండు చేతుల తోను మొహం కప్పుకుంది. ఏం చేస్తుందో 'లోపల'? (లోపల ఏమిటే నా మొహం! మరేం అనాలి? ఏదోలే!) తప్పకుండా ఇకిలిస్తూ ఉండి ఉంటుంది. అదిగో, మళ్ళీ ఏదో అంటున్నాడు పరమేశ్వరన్! (ఏమిటి, పరం, మై డియర్ వాట్ డూ యూ సే?)

"మిస్టర్ సూర్యం! వుడ్ యు బి ఎ లిటిల్ మోర్ అటెంటివ్?"

(తప్పకుండా మై డియర్ పరం! ఇంకా చేతుల లోంచి మొహం బయటకు తీయదే? ఇంకా నవ్వుతూనే ఉందా? వేలి వేళ్ళ సందులలో నుండి నా వైపు చూస్తున్నదా...?)

ఈ సారి పరమేశ్వరన్ గొంతు చాలా మంద్రస్థాయిలో, ఏదో బాధపడుతున్న వాడిలా వినిపించింది.

"మిస్టర్ సూర్యం! పే యువర్ అటెన్షన్ ప్లీ...జ్!"


(ఏమిటి మై డియర్ పరం? సడన్‌గా అలా అయిపోయా వేమిటి? ఇంటి దగ్గర భార్య గుర్తుకు వచ్చిందా? పరం భార్యకి ప్రతి మంగళ వారం ఏదో అవుతుందట! లేక కడుపులో నొప్పి వచ్చిందా? వీపు మీద దురదా?)

తన ఆలోచనలని బలవంతాన అపతలికి నెట్టి, "యు...ఎస్, సార్!" అన్నాడు. అదిగో, అప్పటినుంచీ మొదలైంది పరం! తనని ఎప్పుడు చూసినా అంజలీ గుప్తా అలా నవ్వుతుంది. ఎప్పుడో, ఎవడికో, ఏదో జరుగుతుంది. అందుకని ప్రతి సారి అదే గుర్తు చేసుకుని నవ్వాలని రూలుందా? ఏమనుకుంటుంది తనని తాను? భూలోక రంభ అనా? జగదేకసుందరి అనా? సూర్యానికి కోపం వచ్చింది. కోపంతో దుఃఖం వచ్చింది.

తను అందరి లాంటి వాడు కాగనే కదా ఆ అలుసు? అదే మంకొకడైతే అలా ఊరుకునే వాడా? (మరేం చేసే వాడు? ఏమో...! అది తెలియకనే కదా ఈ ఏడుపు?) లాభం లేదు. అటువంటి అమ్మాయిని తన కథకి హీరోయిన్‌గా ససేమిరా తీసుకోడు. మరింక ఎవరి మీద వ్రాస్తాడు? రీటా బెనర్జీ మీదనా? ఓ మై గాడ్! తనది ఎంత మట్టి బుర్ర! ఇంతవరకూ రీటా గురించి ఆలోచించనే లేదు. (రీటా, మై డియర్ రీటా! నన్ను క్షమించవా!)

రీ...టా...బె...నర్జీ—అంత అందంగా ఉండక పోయినా ఎంత 'గ్రేస్ ఫుల్'గా ఉంటుంది! ఎంత చక్కగా

(...స్వతంత్ర) బొమ్మ చూడండి




సూర్యానికి చాలా ఉత్సాహంగా అనిపించింది. లేచి గదిలో పచార్లు చేయసాగాడు. ఆ రోజు క్లాసులో వచ్చినది ఒక్క రీటావే! తనంటే ఆ అమ్మాయికి నిజంగా సానుభూతి. ( సానుభూతి ఎందుకు? ఏమో! )

'లేబ్'లో కావాలని తన గ్రూపులో వేయించుకుంది. తనతో ఏదో ఒకటి మాట్లాడాలని ప్రయత్నిస్తూంటుంది. కానీ, అదేం ప్రారబ్ధమో, ఆ అమ్మాయి ముందు తనకి మాటలు రావు. గొంతుక్కి ఏదో అడ్డు పడినట్లు ఉంటుంది. ఎంత పేసటికీ, 'అ, ఊ, యూ, వో' అన్న నాలుగు శబ్దాలు తప్పించి మరొకటి తన గొంతు నుండి పెగలవాయె! ఆ అమ్మాయి. . . అంత మంచి అమ్మాయి . . . రీ. . .టా ఏమనుకుంటుందో! ( ప్లీజ్ డోంట్ థింక్ అదర్‌వైజ్, రీటా. యు నో, ఐ లైక్ యు, ఐ ఎడోర్ యు. . . బట్ వాట్ కెన్ఐడూ? 'ఛీ! ఛీ! నేను వెధవని! ఎందుకూ పనికిరాని వాజమ్మని!' అనుకున్నాడు సూర్యం. ఈ సారి దగ్గు ఉద్ధృతంగా వచ్చింది. దగ్గినప్పుడల్లా కణతల దగ్గిర సూదులతో పొడిచినట్లు విపరీతమైన బాధ! మంచం మీద వాలిపోయాడు. టైము చూసుకున్నాడు. మూడు గంటలైంది. ఇంకా డిస్పెన్సరీ తెరవటానికి రెండు గంటల వ్యవధి! అప్పటివరకూ ఏమిటి చెయ్యటం? అసహనంగా అటూఇటూ దొర్లుతున్నాడు. మిశ్రా వాళ్ళు వస్తున్నట్లున్నారు! దోషీ, శర్మల గొంతు కూడా వినిపిస్తూంది. గోలగోలగా అరుచుకొంటూ వస్తున్నారు. ఇంక తన తలనొప్పి తగ్గినట్టే!

మిశ్రా తన పక్క రూములో ఉంటున్నాడు. మిగిలిన ఇద్దరూ కూడా ఇక్కడే తిష్ఠ వేస్తూంటారు. అర్ధరాత్రివరకూ కాకిగోల!

ఎవరో తలుపు దబదబా బాదుతున్నారు. దోషీ కాబోలు, "ఒరేయ్! ఏం చేస్తున్నావురా లోపల?" అంటూ హిందీలో గట్టిగా అరుస్తున్నాడు.

మిశ్రా తలుపు తీసిన చప్పుడు! "ఆవ్! ఆవ్! అందర్ ఆవ్!" అంటూ ఎవరినో పిలుస్తున్నాడు. ఏదో గలగల మన్న శబ్దం! గాజుల గలగలా! ( ఛ ఛ! ఎట్లా సాధ్యం? ) శర్మ కంఠం వినిపిస్తూంది. "తొందరగా పద లోపలికి!" అంటున్నాడు. ఎవరో చెవులు గింగురు మనేలా ఈల వేశారు. మిశ్రాగాడే అయి ఉంటాడు. "వాడితో ఎందుకు కానీ, పదరా లోపలికి తొందరగా, మళ్ళీ ఎవరన్నా చూస్తారు" అంటున్నాడు.

"తప్పు తప్పుతుంది నా బాధ" అంటూ దోషీ మరింత గట్టిగా తలుపు బాదసాగాడు.

సూర్యంలో కూడా కొద్దిగా కుతూహలం రేకెత్తసాగింది. విసుక్కుంటూనే తలుపు తీశాడు.

దోషీగాడు పళ్ళికిలిస్తూ . . . "కమాల్ కీ చీజ్ దిఖాయేంగే ఆవ్!" అంటూ మిశ్రా రూములోకి లాక్కెళ్ళాడు.

లోపల అడుగు పెట్టిన సూర్యం తన కళ్ళని తానే నమ్మలేకపోయాడు. ఎవరో యువతి ... సుమారు పాతిక సంవత్సరాలుంటాయేమో ... నిలబడి ఉంది. ఆ బట్టలు కట్టుకుని ఎన్నాళ్ళయిందో, చిరిగి పీలికలయి ఉన్నాయి. తైలసంస్కారం లేని జుట్టు రాగి రంగుకు తిరిగి చిందరవందరగా రేగి ఉంది. ఆ మనిషిని వీధుల వెంటబడి అడుక్కుంటూండగా చూశాడు తను. చౌకీదారు లేని సమయం చూసి అప్పుడప్పుడు హాస్టల్స్‌లోకి కూడా అడుక్కోవటానికి వస్తూంటుంది. రూములోపలికి పిలిచి తలుపు వెయ్యటంలో వీళ్ళ ఉద్దేశమేమిటి? అనుకున్నాడు సూర్యం.

"ఒరేయ్, సూర్యం! సినిమాలలో 'కాబరే'ని కళ్ళు చిట్లించుకొని చూడటమే కాని. అసలు ఆడవాళ్ళు బట్టలేకుండా చూశావ్రా ఎప్పుడైనా?" ఇది శర్మ డైలాగు!

"ఇప్పుడు నీకా అవకాశం కలిగించబోతున్నాం. పదుగురం నాలుగు రెళ్ళు ఎనిమిది రూపాయలిస్తే చాలు! ఈ మనిషి తన 'హిడెన్ బ్యూటీ'తో మనలని ఆహ్లాదపరచబోతుంది!" దోషీగాడి వంతపాట!

మై గాడ్! తను వింటున్నదంతా నిజమేనా? అసలు ఇలా జరగటం సాధ్యమా? ఎనిమిది రూపాయలకోసం ఈ మనిషి వేటకుక్కల్లా పొంచి ఉన్న వీళ్ళ ముందు నగ్నంగా ... మై గుడ్‌నెస్! ఎంతటి అసహాయ పరిస్థితిలో ఉండి ఆ యువతి ఇందుకు ఒప్పుకుందో!? దానిని ఆధారంగా చేసుకొని ఈ వెధవలు ... అసలు ఇందులో వీళ్ళకి ఏం ఆనందం లభిస్తుంది? సైశాచికానందం! ( ఆర్ దే సో డెస్పరేట్? )

సూర్యం గబగబా తన రూములోకి వెళ్ళి పది రూపాయల కాగితం తీసుకొని వచ్చి ఆ యువతి చేతిలో పెట్టాడు.

"పో! వెళ్ళిపో! మళ్ళీ ఎప్పుడైనా ఈ హాస్టలులో కనిపించావంటే చౌకీదారుకి చెప్పి పోలీసు స్టేషనులో వేయిస్తాను. వెళ్ళు!" అంటూ అరిచాడు. ఆ యువతి భయం భయంగా సూర్యంవేపు చూస్తూ వెళ్ళిపోయింది.

మిశ్రా, దోషీ, శర్మలు ఆశ్చర్యంగా సూర్యం వేపు చూస్తున్నారు. సూర్యం వణికి పోతున్నాడు. కళ్ళు ఎర్రగా అయిపోయాయి.

"పిచ్చ లేదుట్రా మీకు? ఇంకోసారి ఇటువంటి పని చేశారంటే వార్డెన్‌కి చెప్తాను!" అని సూర్యం తన గదిలోకి వెళ్ళి తలుపు వేసుకున్నాడు.

దోషీ, శర్మ వేపు తిరిగి, "వీడు సూర్యమే నంటావా?" అని అడిగాడు.

"ఎవరో అమ్మవారు ఆవహించినట్లుంది వీడికి!" అన్నాడు శర్మ.

"ఏడిశారులే! అసలువాడినిపిలవద్దంటే విన్నారు కాదు! వెర్రివాజమ్మ! చక్కటి 'థ్రిల్'ని నాశనం చేశాడు!" అన్నాడు మిశ్రా.

## 2

సూర్యానికి మెలకువ వచ్చేసరికి ఏడు గంటలైంది. తలనొప్పి పోయింది. దగ్గు ఉద్ధృతంకూడా తగ్గింది. తేలికగా, హాయిగా అనిపించింది. నిన్న జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది. పది రూపాయలు పోతే పోయాయి. ఒక మంచి పని చేశాడు. తన వ్యక్తిత్వం పెరిగినట్లు, దోషీ, శర్మా, మిశ్రాల కన్నా తను చాలా ఉన్నత స్థానంలో ఉన్నట్లు భావించాడు. ఈ భావన సూర్యానికి చాలా ఆహ్లాదకరంగా ఉంది. ఆ రోజంతా మంచి ఉత్సాహంగా అటూ ఇటూ తిరిగాడు.

కాలేజీలో అంజలీ గుప్త ఎదురైంది. హేళనగా నవ్వింది. సూర్యం అప్రయత్నంగా కన్ను కొట్టాడు. అంజలీ గుప్త కళ్ళు పెద్దవి చేసుకుని సూర్యం వేపు చూసి, తల వంచుకుని గబగబా వెళ్ళిపోయింది. సూర్యానికి విజయోత్సాహంతో గట్టిగా అరవాలనిపించింది. కాలేజీలో

గంతులు వేయాలని కోరిక పుట్టింది. ఎదురుగా వస్తున్న ప్రొఫెసర్ పరమేశ్వరన్ని కౌగిలించుకుని, ఇవ్వాటి రోజు (మంగళవారం) అతని భార్య కేమయిందో కనుక్కోవాలనిపించింది. ఇంకా ఏమేమిటో చేయాలనిపించింది. (బట్ ఇట్ ఈజ్ నాట్ ఎ ఫ్రీ వరల్డ్!) టైమ్ చూసుకున్నాడు. ఒక గంట వరకూ తనకి ఖాళీ. లైబ్రరీ లోకి వెళ్ళాడు. దోషీగాడు కనిపించాడు. "సూర్యం! సూర్యం!" అని పిలిచాడు. దగ్గిరికి వెళ్ళి, ఏమిటన్నట్లు చూశాడు.

"మన ప్రొఫెసర్ వైవాలో నీకు సెకండ్ హైయస్ట్ మార్కులు ఇచ్చాడు, తెలుసా?" అన్నాడు దోషీ.

సూర్యానికి మతి పోయింది. నిజమే! తను వింటున్నది నిజమే? పైకి మాత్రం "లేకపోతేనికిప్పుడనుకున్నావేమిటోయ్?" అన్నాడు. దోషీ నివ్వెరపోయి సూర్యం వేపు చూస్తున్నాడు. సూర్యం దృష్టి అటు లేదు. అరే! ఆ మూల కూర్చున్నది ఎవరు? రీ. . .టా! రీటా జెర్క్జ్! సూర్యం గుండె ఒక్క క్షణం ఆగి, రెట్టింపు వేగంతో కొట్టుకోవటం ప్రారంభించింది. డబ్...డబ్. . . డబ్... డబ్, డబ్!. . . తన గుండె కొట్టుకునే శబ్దం దోషీ గాడికి వినిపించటం లేదు కదా? "ఎక్స్‌క్యూజ్ మీ!" అని, రీటా కూర్చున్న దగ్గిరికి వెళ్ళాడు.

రీటా ఏదో వ్రాసుకుంటూంది. సూర్యాన్ని చూసి నవ్వింది.

ఎంత చక్కగా నవ్వుతుంది! (హౌ స్వీట్!)

"హలో!" అన్నాడు సూర్యం.

"హలో!" అంది రీటా.

"నో క్లాసెస్?" అన్నాడు సూర్యం.

"నో క్లాసెస్!" అంది రీటా నవ్వుతూ.

"కాఫీ?" అన్నాడు సూర్యం.

"పార్డన్?" అంది రీటా.

సూర్యం తనని తాను తిట్టుకున్నాడు. ఇలాగైతే లాభం లేదు. "బి బోల్డ్, మై బోయ్! బి బోల్డ్!" సూర్యం గొంతు సవరించుకున్నాడు. ఊపిరితిత్తుల నిండా గాలి పీల్చుకున్నాడు. 'టై బిఫోరింగ్ ఆక్!' అనుకున్నాడు.

"ఎటూ క్లాసులు లేవు గా? 'కేఫే'కి వెళ్ళి కాఫీ తీసుకుందామా?" అనేశాడు. అన్న తరవాత జేబురుమాలు తీసి నుదుటి మీద పట్టిన చెమట తుడుచుకో సాగాడు. రీటా లేచి నించుని, "పద!" అంది.

హుర్రే! హుర్రే! గ్రేట్ సక్సెస్!

సూర్యం, రీటా. . . కేఫెటేరియాకి వెళ్ళే దారిలో. . . ఇద్దరూ ఒకరి పక్కన ఒకరు నడుచుకుంటూ. . . ముందూ వెనకా మరెవరూ లేరు!



చిత్రం శ్రీమతి ఉదయగిరి (ఆగ్రా–1)

సూర్యానికి భూమి మీద నడుస్తున్నట్లు లేదు. ఆకాశం మీద తేలిపోతూ ఉన్నట్లు ఉంది.

తను తనేనా? సూర్యమేనా? ఇదంతా నిజమేనా? కలా? అనుకున్నాడు. పక్కన నడుస్తున్న రీటా వేపు చూశాడు. (హౌ గ్రేస్‌ఫుల్!).

అప్రయత్నంగా రీటా చెయ్యి పట్టుకున్నాడు. (ఎంత మెత్తగా, మృదువుగా ఉంది? రీటా మనసు లాగే!)

రీటా చెయ్యి విడిపించుకుని, సూర్యం వేపు మందలింపుగా చూసింది. సూర్యం తడబడ్డాడు. రీటాకి కోపం వచ్చిందేమో నని భయపడిందిr.

"ఐ. . .ఐ. . . టైమ్ చూద్దామని. . ." అని నసిగాడు.

రీటా సూర్యం చేతి కున్న రిస్టు వాచీ వేపు, ఎర్రబడ్డ సూర్యం మొహం వేపు చూసి నవ్వింది. (ఆ నవ్వులో ఎంత అండర్‌స్టాండింగ్!)

"ఏమయింది నీ కీవేళ?" అంది మెల్లగా.

"నో! నో! నథింగ్, నథింగెటాల్ ఐ యామ్ క్వైట్ ఆల్‌రైట్" అన్నాడు సూర్యం. ✻